www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా/శ్రీ సత్యసాయి జిల్లా

ఉద్యోగులకు వెంటనే పీఆర్సీ ప్రకటించాలి

30శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలి

ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ నాయక్ డిమాండ్

అనంతపురం,జూలై29.అక్షరటైమ్స్:- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) రాష్ట్ర కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) కంబదూరు మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల శాఖ అధ్యక్షుడు మంగళకుంట నాగరాజు, ప్రధాన కార్యదర్శి జి. అక్కులన్న నాయకత్వంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే పీఆర్సీ కమిటీని నియమించి కొత్త పీఆర్సీని ప్రకటించాలని, అది సాధ్యం కాని పక్షంలో 30 శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని, ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఉపాధ్యాయుల నుంచి విశేష స్పందన లభించిందని, మొదటి రోజే 90 మంది సభ్యులు ఫెడరేషన్‌లో సభ్యత్వం నమోదు చేసుకున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, విద్యారంగ సమస్యల పరిష్కారంలో ఏపీటీఎఫ్ (1938) ఎల్లప్పుడూ ముందుంటుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు భువనేంద్ర, సీనియర్ నాయకులు బి. వెంకటేశులు, బి. తిమ్మప్ప, బి. బొమ్మయ్య, ఉపాధ్యాయులు గులగాని, విశ్వనాథ్, శంకర్ నారాయణ, బి. సుధాకర్, తిరుపాలు, వీరాంజి, మంజునాథ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండేళ్లలో ఒక కుటుంబానికి రూ.7.60లక్షల లబ్ధి జరిగింది

మా ప్రభుత్వం అందించే సంక్షేమానికి ఇంతకన్న నిదర్శనం ఏం కావాలి

2పళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడులో ఇంటింటా ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే సునీత

గురుపౌర్ణమి సందర్భంగా సాయినాథుని ఆలయంలో పూజలు

పండమేరు, సనప రేణుక ఎలమ్మ ఆలయాలకు రూ.4కోట్లు మంజూరు

అనంతపురం,జూలై29.అక్షరటైమ్స్:- రెండేళ్లలో కేవలం 2పథకాలకే ఒక కుటుంబానికి రూ.7.60లక్షలు, మరో కుటుంబానికి రూ.4.12లక్షలు అందించామని.. ఈ ప్రభుత్వం అందించే సంక్షేమానికి ఇంత కంటే నిదర్శనం ఏం కావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వైసీపీని ప్రశ్నించారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో కూటమి ప్రభుత్వం 2ఏళ్ల నమ్మకం - అభివృద్ధి - సంక్షేమం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రాప్తాడుకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు కూటమి నాయకులు, పార్టీ శ్రేణులతో పాటు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ముందుగా గురుపౌర్ణమి సందర్భంగా ఆమె సాయినాథుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబాను దర్శించుకుని ఆలయంలో కాసేపు గడిపారు. అనంతరం బీసీ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. స్థానికంగా ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. గుడ్లు, పౌష్టికాహారం ఎలా అందుతోందని ఆరా తీశారు. పిల్లలు ఎంత మంది ఉన్నారు.. ఎవరెవరికి ఏమి ఇస్తున్నారన్నది తెలుసుకున్నారు. ఆ తర్వాత ఇంటింటికీ కూడా రెండేళ్లలో చేసిన కార్యక్రమాలను వివరించారు. ఈ క్రమంలో రెండు కుటుంబాల వారు తమకు అందిన పథకాల గురించి వివరించడంతో ఎమ్మెల్యే సునీత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దండు నాగేంద్రమ్మ తల్లి వట్టే రామక్క అనారోగ్యంతో, వయసు రీత్యా మంచానికి పరిమితమవగా ఆమెకు ప్రతి నెల 15 వేల రూపాయలు, దండు నాగేంద్రమ్మ కుమారుడు దండు జగన్ మతిస్థిమితం లేకపోవడంతో ప్రతి నెల 15 వేల రూపాయలు ప్రకారం ఇద్దరికీ కలిపి ఒక సంవత్సరానికి 3లక్షల 60 వేల రూపాయలు ప్రకారం రెండేళ్లలో 7లక్షల 20వేలు అందిందన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ ప్రతి సంవత్సరం 20 వేల ప్రకారం రెండేళ్లలో 40వేలు ఇలా మొత్తం రూ.7.60లక్షలు లబ్ధి చేకూరిందని స్థానిక నాయకులు తెలిపారు. అలాగే వరలక్ష్మి కుమారుడు ప్రణవ్ పుట్టకతోనే వైకల్యంతో జన్మించగా ఆ అబ్బాయికి ప్రతి నెల 15 వేలు చొప్పున సంవత్సరానికి 1లక్ష 80 వేలు.. ఈ రెండేళ్లలో 3లక్షల 60వేల రూపాయలు, కుటుంబంలో ఇద్దరు పిల్లలుండగా తల్లికి వందనం కింద 26వేలు చొప్పున అనగా రెండేళ్లకు 52 వేల రూపాయలు ప్రకారం మొత్తం రూ.4.12లక్షల లబ్ధి చేకూరిందన్నారు. తమ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలన్నారు. మేము మాటలు చెప్పమని.. నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్టు చెప్పారు. రాప్తాడు సమీపంలో జాకీ స్థానంలో రేమాండ్స్ పరిశ్రమను తీసుకొచ్చామన్నారు. త్వరలోనే మార్కెట్ యార్డును కూడా నిర్మించనున్నట్టు చెప్పారు. అలాగే శ్రీ పండమేరు వెంకటరమణ స్వామి దేవస్థానం అభివృద్ధికి 2కోట్ల 86లక్షలు, ఆత్మకూరు మండలం సనప గ్రామంలో రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి 1కోటి 14లక్షలు దేవదాయ శాఖ నుంచి మొత్తం 4కోట్లు నిధులు మంజూరైనట్టు చెప్పారు. ఇందులో 20 శాతం నిధులు ఆయా దేవాలయాలనుంచి చెల్లించాల్సి ఉంటుందని.. దాతలు సహకరించి ముందుకు రావాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు.

తిరువీధుల విస్తరణ చట్టబద్ధమే అపోహలు నమ్మొద్దు: ఎమ్మెల్యే కందికుంట

నిబంధనల ప్రకారమే సర్వే.. నివేదిక ఆధారంగానే తదుపరి చర్యలు

వదంతులను నమ్మవద్దని ప్రజలకు ఎమ్మెల్యే విజ్ఞప్తి

కదిరి,జూలై29.అక్షరటైమ్స్:- కదిరి పట్టణంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న ఖాద్రి తిరువీధుల విస్తరణ పనులను పూర్తిగా చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా, పారదర్శకంగా అమలు చేస్తామని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ అంశంపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని, అలాంటి అపోహలు, వదంతులను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తొలి దశలో దేవస్థానం ముందు ఉన్న తిరువీధి విస్తరణ ప్రక్రియను ప్రారంభించనట్లు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక సర్వే బృందాలను నియమించి రహదారి కేంద్రరేఖ, విస్తరణ పరిధి, వెడల్పు, ఆక్రమణలు, ప్రైవేటు ఆస్తులపై పడే ప్రభావం వంటి అంశాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. సర్వే నివేదిక ఆధారంగానే తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా ప్రభుత్వం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారమే ప్రతి చర్య చేపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభావితుల అభిప్రాయాలను గౌరవిస్తూ అన్ని వర్గాలతో సంప్రదింపులు నిర్వహించి, అందరి సమ్మతితోనే ముందుకు సాగుతామని చెప్పారు. ఏ ఒక్కరి హక్కులు కూడా కాలరాయబడవని, ప్రజలకు ఎలాంటి అన్యాయం జరగదని భరోసా ఇచ్చారు. గత కొద్ది రోజులుగా జేసీబీలతో వెంటనే ఇళ్లను తొలగిస్తారంటూ, డబ్బులు ఇస్తే పనులు ఆగిపోతాయంటూ, కోర్టుకు వెళ్లాలంటే డబ్బులు చెల్లించాల్సి వస్తుందంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మి ఎవరూ భయాందోళనలకు గురికావద్దని, ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని ప్రజలకు సూచించారు. ప్రభుత్వం అధికారికంగా ప్రకటించే నిర్ణయాలే అమల్లో ఉంటాయని, వదంతులను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. తిరువీధుల విస్తరణతో ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు, పట్టణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందడంతో పాటు కదిరి పట్టణ అభివృద్ధికి కొత్త ఊపు లభిస్తుందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు.

ప్రశ్నించే గొంతుకలను అణిచివేయాలని చూడటం బిజెపి ప్రభుత్వ అవివేకానికి నిదర్శనం: సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బి.మల్లికార్జున

రాయదుర్గం,జూలై29.అక్షరటైమ్స్:- ప్రశ్నించే గొంతుకులను కేసుల పేరుతో అణిచివేయాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేయడం ఈ ప్రభుత్వ అవివేకానికి నిదర్శమని, మరియు సీపీఎం కేంద్ర కార్యాలయంలోకి ఢిల్లీ పోలీసుల ప్రవేశయత్నాన్ని సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. బుధవారం రాయదుర్గం పట్టణం నందు గల స్థానిక వినాయక కూడలి నందు సిపిఎం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఢిల్లీలోని సిపిఎం కేంద్ర కార్యాలయంలోకి ఢిల్లీ పోలీసులు ప్రవేశించడానికి నిరసిస్తూ అరగంట పాటు రాస్తారోకో కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బి. మల్లికార్జున, బంగి శివ మాట్లాడుతూ, సీపీఎం కేంద్ర కార్యాలయం ఏకేజీ భవన్లోకి ఢిల్లీ పోలీసులు ప్రవేశించేందుకు ప్రయత్నించడం అంటే ప్రజాస్వామ్య విలువలపై దాడి చేసినట్లేనని పేర్కొన్నారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనపై కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ అఖిల భారత నాయకురాలు ఐషీ ఘోష్ ను అరెస్టు చేయడానికి ఢిల్లీ పోలీసులు ప్రయత్నించడం తీవ్రంగా ఖండనీయమని అన్నారు. ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం బిజెపి ప్రభుత్వం కక్షపూరిత మరియు నిరంకుశత్వం పాలనకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, న్యాయబద్ధంగా పోరాడుతున్న విద్యార్థి నాయకులు, వామపక్ష నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేయడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా సిపిఎం కేంద్ర కార్యాలయంలోకి ఢిల్లీ పోలీసులు ప్రవేశించి ఎస్ఎఫ్ఐ నాయకురాలిని అరెస్టు చేయడానికి చేసిన ప్రయత్నాన్ని ప్రజాస్వామ్య వాదులందరూ ముక్తకంఠంతో ఖండించాలని తెలిపారు. విద్యార్థుల న్యాయబద్ధమైన డిమాండ్లకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం, అసమ్మతిని నేరంగా పరిగణించి పోలీసులను ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆరోపించారు. ఇలాంటి బెదిరింపులను సీపీఎం తీవ్రంగా ఖండిస్తోందని, విద్యార్థి ఉద్యమాలకు తమ పూర్తి సంఘీభావం ఉంటుందని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే ప్రతి ప్రయత్నాన్ని సిపిఎం పార్టీ ధృడంగా ప్రతిఘటిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగరాజు మధు తిమ్మరాజు కృష్ణ నాయక్ ఆంజనేయులు అశోక్ రమేష్ మరియు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో వేద మహర్షి జయంతి వేడుకలు



రాయదుర్గం,జూలై29.అక్షరటైమ్స్:- అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలో బుధవారం బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ వేద మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం నుంచి ప్రారంభమైన భారీ ర్యాలీలో సుమారు 400 మంది బెస్త కులస్తులు పాల్గొన్నారు. డీజే సౌండ్‌లతో, జయజయధ్వానాలతో సాగిన ఈ ర్యాలీ లక్ష్మీ బజార్, వినాయక సర్కిల్ మీదుగా సీతారాముల కళ్యాణ మండపం వరకు చేరుకుంది.ర్యాలీ అనంతరం సీతారాముల కళ్యాణ మండపంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాయదుర్గం శాసనసభ్య డు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు హాజరయ్యారు. ఆయనకు బెస్త సేవా సంఘం నాయకులు, సభ్యులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి తమ అభినందనలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ బెస్త సమాజం రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, బెస్త కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శ్రీ వేద మహర్షి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజంలో ఐక్యత, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం ఈ కార్యక్రమంలో రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ పవన్ మరియు జిల్లా గౌరవ అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం జిల్లా అధ్యక్షులు చాపల హరి,జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, జిల్లా ట్రెజరర్ గిరి జిల్లా కమిటీ సభ్యులు రాజు, రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షులు ఎస్ నాగరాజు , మండల, పట్టణ నాయకులు, పెద్దలు, యువకులు, మహిళలు మరియు భారీ సంఖ్యలో బెస్త కులస్తులు పెద్దలు, యువకులు, మహిళలు మరియు భారీ సంఖ్యలో బెస్త కులస్తులు పాల్గొన్నారు. శ్రీ వేద మహర్షి జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.

గురుపూర్ణమి సందర్భంగా బుక్కరాయసముద్రం సాయిబాబా ఆలయంలో భక్తుల రద్దీ

భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీసు అధికారులు

బుక్కరాయ సముద్రం, జులై 29. అక్షరటైమ్స్:- గురుపూర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుక్కరాయసముద్రం చెరువు కట్టపై వెలసిన 23 అడుగుల శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రాంతంలో పోలీసు అధికారులు భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ట్రాఫిక్ నియంత్రణ, భక్తులకు సహాయం అందించేందుకు పోలీసు సిబ్బంది విధుల్లో నిమగ్నమయ్యారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు సాయిబాబా విగ్రహం వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

గురుపూర్ణమి సందర్భంగా షిర్డీ సాయిబాబాను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం,జులై29.అక్షర టైమ్స్:- గురుపూర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని శింగణమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి బుక్కరాయసముద్రం మండల పరిధిలోని చెరువు కట్టపై వెలసిన శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి ప్రత్యేక తీర్థప్రసాదాలు అందించి వేద ఆశీర్వచనాలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ప్రజలందరికీ గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, శ్రీ షిర్డీ సాయిబాబా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

భక్తి శ్రద్ధ లతో వైభవంగా తాడిమర్రి లో గురు పౌర్ణమి



తాడిమర్రి,జూలై29.అక్షరటైమ్స్:- మండల కేంద్రమైన తాడిమర్రిలో బుధవారం గురు పౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రజలు జరుపుకున్నారు ఈ సందర్భంగా చెరువు కట్ట సమీపంలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు ఆల య నిర్వాహకులు మల్లప్ప గారి కేశవరెడ్డి మల్లప్ప గారి రామ్మోహన్ రెడ్డి మల్లప్ప గారి సూర్యనారాయణ రెడ్డి, మిత్రులు, స్వామి భక్తులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మూలవిర ట్ మండపం అత్యంత అందశీగ అలంకరణ చేయడం భక్తులను ఆకర్షణగ కనివిందు చేసింది,ఈ సందర్భంగా ఉదయాన్నే స్వామివారి వి గ్రహానికి పంచామృత అభిషేకం నిర్వహించి పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళహారతి నిర్వహించారు.భక్తులు సహకారంతో ప్రజలు ఇచ్చిన బియ్యం తదితర వాటితో భక్తులకు అన్న దానం నిర్వహించడం జరిగింది, దాదాపు మూడు వేలమందికి పైగా భక్తులు పాల్గొన్నారు,

నిందితులతో డీఎస్పీ సీఐ ఎస్ఐ

బాధిత రైతులకు నగదు అందజేస్తున్న డీఎస్పీ



గాండ్లపెంట,జూలై29.అక్షరటైమ్స్:- మండల పరిధిలో వ్యవసాయ బోరుబావుల వద్ద కాపర్ వైరు చోరులు ఇద్దరిని అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి శివ నారాయణ స్వామి తెలిపారు బాధ్యత రైతులకు కాపరు వైరు విలువ ఆధారంగా నగదు అందజేశారు స్థానిక పోలీస్ స్టేషన్లో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు వరుసరా గా వ్యవసాయ బోరు బావుల వద్ద కేబుల్ వైర్లు చోరీకి గురవుతున్నాయని రైతులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లు తెలిపారు దర్యాప్తులో భాగంగా బుధవారం ఉదయం మల్ల మీద పల్లి గ్రామానికి చెందిన చాంద్ భాషా సోమశేఖర్ లను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు వారి నుంచి 1.91 లక్షల నగదు 1.5 కిలోల కాపర్ వైరు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు సంబంధించిన వ్యవసాయ బోరుబావులు వద్ద కాపర్ వైరు పోయిన వారి వివరాల మేరకు మోటర్ వైరుకు రూ 200 చొప్పున 30 మంది బాధ్యత రైతులకు రూ 1.91 లక్షల అందజేశారు కాపర్ వైర్ల చోరీలు నిందితులు పట్టుకోవడంలో అప్రమత్తంగా వ్యవహరించిన ఎస్ ఐ సుమతి పోలీస్ సిబ్బందిని అభినందించారు ఈ కార్యక్రమంలో సిఐ నాగేంద్ర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

తాడిమర్రి మండలంనికి

నాలగు ఉత్తమఅవార్డులు

తాడిమర్రి,జూలై 29. అక్షరటైమ్స్:- సుధాకర్ రావు అడిషనల్ కమిషనర్ పంచాయతీరాజ్ శాఖ అమరావతి ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఘన వర్ధల నిర్వహణ నియమాలు 2026 వర్క్ షాపు అనంతపురం జేఎన్టీయూ ఇంజనీర్ కళాశాల నందు బుధవారం నిర్వహించరు,అందులో భాగంగా ధర్మవరం డివిజన్ నుండి తాడిమర్రి గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారిగా పనిచేయుచున్న ఎస్ రిజ్వానా బేగంను చాటింగ్ ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా అడిషనల్ కమిషనర్ వారి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు తీసుకోవడం జరిగినది, అలాగే తాడిమర్రి మండలం పిన్నదరి గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న జి పరమేశ్వర్ మరియు కునుకుంట్ల గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న వెంకటరెడ్డి వీరు కూడా గౌరవ అడిషనల్ కమిషనర్ వారి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకోవడం జరిగినది. అవార్డు గ్రహీతలను ఎండిఓ వెంకట రంగారావు ఇన్చార్జి ఎండిఓ విజయ శేఖర్ నాయుడు ఏపీవో అనిల్ కుమార్ కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు,

మడకశిరలో భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

ఆధ్యాత్మిక శోభతో గురుపౌర్ణమి ఉత్సవాలు

మడకశిర,జూలై29. అక్షరటైమ్స్:- మడకశిర పట్టణంలోని శ్రీ శిరిడీ సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి మహోత్సవాలు బుధవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని శ్రీ శిరిడీ సాయిబాబా దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కళకళలాడగా, “ఓం సాయిరామ్” నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, హోమాలు, అష్టోత్తర శతనామావళి పారాయణం, హారతులు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ వేదికపై నిర్వహించిన భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.మహోత్సవాల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని శ్రీ శిరిడీ సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ఆయన ప్రార్థించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గుండుమల తిప్పేస్వామికి శాలువా కప్పి ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అగాపే ఆశ్రమంలో అన్నదానం

యాడికి,జూలై 29. అక్షరటైమ్స్: మండల కేంద్రం కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టింబర్ డిపో యజమాని జూటూరు బషీర్ మనవడు అయాన్ షహజద్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఆగాపే ఆశ్రమంలో అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమలోని వృద్ధులు అయాన్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని దీవించారు. అదేవిధంగా అగాపే ఆశ్రమానికి తమ టింబర్ డిపో నుండి 2 ట్రాక్టర్ల కట్టెలు సరఫరా చేశాడు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ జూటూరు బషీర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీ శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు

యాడికి,జులై29. అక్షరటైమ్స్:- యాడికి మండల కేంద్రం ఆర్యవైశ్య వీధిలో వెలిసిన శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసం గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా శ్రీ రమా సత్యనారాయణ స్వామి అభిషేకం, వ్రతము శాస్త్రోపవేతంగా పండితుడు బట్టు స్వామి ఆధ్వర్యంలో భక్తాదుల నడుమ ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

షిరిడి సాయిబాబా ను దర్శించుకున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్,జూలై29. అక్షరటైమ్స్:-(ప్రతిని ధి గుమ్మనూరు హరి): గుంతకల్ పట్టణం నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పవిత్రమైన పుణ్యక్షేత్రం అయినా షిరిడి సాయిబాబా ను దర్శించుకున్నరు మహారాష్ట్ర పూణే ఎమ్మెల్యే బాబ సాహెబ్ పాత్రే ఘనంగా స్వాగతం పలికి దగ్గరుండి ప్రత్యేక పూజలు జరిపించి అనంతరం శాలువా కప్పి పూలమాలతో సత్కరించి షిరిడి సాయిబాబాను ప్రత్యేక పూజ క్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహా పుణ్యక్షేత్రం షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నాలెడ్జ్ లేకుంటే డేటా తెప్పించుకో.!

అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కి వైసీపీ కౌంటర్

వైఎస్ జగన్ హయాంలో 23 వేల టీచర్ పోస్టులు భర్తీ

చంద్రబాబు పాలనలో ప్రభుత్వ బడుల్లో తగ్గుతున్న విద్యార్థులు

రెండేళ్లలో జగన్ అమలు చేసిన పథకాలన్నీ రద్దు

తల్లికి వందనంలో 22 లక్షల మందికి కోత పెట్టిన లోకేష్

రెండేళ్లుగా ఏ ఒక్కరికైనా నిరుద్యోగ భృతి అందించారా?

ప్రశ్నిస్తే కేసులు పెడతామంటే ఎవరూ భయపడం

సచివాలయ ఉద్యోగ నియామకాల్లో అక్రమాలు జరిగింటే విచారణ చేయించు

హామీల అమలు కోసం త్వరలో ఎమ్మెల్యేల ఇళ్ల వద్ద నిరసనలు

వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్

అనంతపురం,జూలై29.అక్షరటైమ్స్:- అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ఏదైనా విమర్శ చేసే ముందు డేటా తెప్పించుకుని మాట్లాడితే బాగుంటుందని హితవుపలికారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనపై ఇంటింటికి వెళ్తుంటే డైవర్షన్ కోసం డీఎస్సీ నియామకాలపై వైఎస్ఆర్‌సీపీ నిరసనలు చేపట్టిందని దగ్గుపాటి చేసిన వ్యాఖ్యలకు దీటుగా సమాధానం ఇచ్చారు. వైఎస్ జగన్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని దగ్గుపాటి చెప్పడం సిగ్గుచేటని అన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు, లోకేష్ ఇద్దరూ తొలి సంతకం డీఎస్సీపై పెట్టారని, వాటిని భర్తీ చేయడానికి 16 నెలలు పట్టిందన్నారు. గత వైసీపీ హయాంలోనే 6100 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తే దాన్ని రద్దు చేసిన కూటమి ప్రభుత్వం.. నియామకాల్లోనూ అక్రమాలకు పాల్పడిందని విమర్శించారు. వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో ఏకంగా 23 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసినట్లు తెలిపారు. గతంలో చంద్రబాబు హయాంలో 2014, 2018లో డీఎస్సీలు ప్రకటించి పోస్టులు భర్తీ చేయకుండా వదిలేస్తే వైఎస్ జగన్ సీఎం అయ్యాక వాటిని భర్తీ చేశారని గుర్తు చేశారు. 2014 డీఎస్సీకి సంబంధించి 8926 పోస్టులు, 2018 డీఎస్సీకి సంబంధించి 7,2,54 పోస్టులే కాకుండా ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు హయాంలో చేపట్టిన 1998 డీఎస్సీకి సంబంధించి 3800 పోస్టులను కూడా వైసీపీ హయాంలోనే పోస్టింగులు ఇచ్చినట్లు తెలిపారు. కేజీబీవీ (కస్తూర్బా గాంధీ)కి సంబంధించి రెగ్యులర్ పోస్టులు 1200 కూడా భర్తీ చేసిన ఘనత వైఎస్ జగన్‌దని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలన్నీ రద్దు చేశారని మండిపడ్డారు. అమ్మ ఒడిని తల్లికి వందనం.. రైతు భరోసాను అన్నదాత సుఖీభవ.. వాహనమిత్రను ఆటోడ్రైవర్ల సేవలో.. ఇలా వైఎస్ జగన్ అమలు చేసిన పథకాలకు ఈ ప్రభుత్వం పేర్లు మాత్రమే మార్చుకుందన్నారు. సూపర్ సిక్స్ హామీలను దగ్గుపాటి ప్రసాద్ మర్చిపోతే ఎలాగని అన్నారు. తొలి హామీగా నిరుద్యోగ భృతిగా ప్రతి నెలా రూ.3 వేలు ఒక్కరికైనా అందించారా? అని సూటిగా ప్రశ్నించారు. వైఎస్ జగన్ హయాంలో అమ్మ ఒడికి కింద ప్రతి తల్లి ఖాతాలో 13 వేలు వేసి.. మరో రూ.2 వేలను స్కూళ్ల అభివృద్ధికి వెచ్చించామని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఆ రూ.2 వేలు వైఎస్‌జగన్ జేబులోకి వెళ్తోందా? అని నారా లోకేష్ ప్రశ్నించారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వంలో కూడా రూ.13 వేలే అందిస్తున్నారని, మరి రూ.2 వేలు నారా లోకేష్, చంద్రబాబు, ఖర్జూర నాయుడు ఖాతాల్లోకి వెళుతున్నాయా? అని ప్రశ్నించారు. ఎలాంటి కండీషన్ లేకుండా తల్లికి వందనం ఇస్తామని చెప్పిన చంద్రబాబు.. ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా 22 లక్షల మందికి కోత పెట్టారని.. ఇది వెన్నుపోటు పొడవడం కాదా? అని ప్రశ్నించారు. కూటమి పాలనలో ప్రభుత్వ స్కూళ్లలో అడ్మిషన్లు పెరిగాయని ఎమ్మెల్యే దగ్గుపాటి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సాక్షాత్తూ కేంద్రం విడుదల చేసిన గణాంకాలను పరిశీలిస్తే.. వైసీపీ హయాంలో 40 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో ఉంటే ఈ కూటమి ప్రభుత్వంలో 34 లక్షల మందికి తగ్గిపోయారని తెలిపారు. ప్రైవేట్ స్కూళ్లలో వైసీపీ హయాంలో 45 లక్షల మంది ఉంటే ఈ ప్రభుత్వంలో ఏకంగా 48 లక్షల మంది ఉన్నారని తెలిపారు. వైఎస్ జగన్ హయాంలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం కూడా భర్తీ చేయలేదని దగ్గుపాటి చెప్పడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. వైఎస్ జగరీ సీఎం కాగానే ఒకే నోటిఫికేషన్‌తో 1.25 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశామని, ఆ సచివాలయ ఉద్యోగులతోనే ఈ ప్రభుత్వం ప్రతి నెలా పింఛన్ పంపిణీ చేస్తున్న విషయాన్ని దగ్గుపాటి ప్రసాద్ గుర్తుంచుకోవాలన్నారు. ఇక సచివాలయ ఉద్యోగ నియామకాల్లో అక్రమాలు జరుగుతున్నాయని చెబుతున్న దగ్గుపాటి ప్రసాద్.. వాటిపై విచారణ చేయించాలని సవాల్ విసిరారు. బట్టకాల్చి ముఖం మీద వేయడం తమకు రాదని, ఏదైనా పక్కా ఆధారాలతోనే మాట్లాడతామని స్పష్టం చేశారు. 2019లో చంద్రబాబు దిగిపోయే సమయానికి రాష్ట్రంలో 3 లక్షల 97 వేల 128 మంది ఉద్యోగులు ఉంటే.. 2024లో జగన్ దిగిపోయే సమయానికి 6 లక్షల 48 వేల మంది ఉద్యోగులు ఉన్నారంటే ఎవరి హయాంలో ఉద్యోగాలు ఎక్కువ వచ్చినట్లో దగ్గుపాటి ప్రసాద్ తెలుసుకోవాలన్నారు. ఎన్నికలకు ముందు సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు “సంతానం” సృష్టించండి అంటున్నారని ఎద్దేవా చేశారు. రెండేళ్లలో ఏకంగా రూ.3.60 లక్షల కోట్లు అప్పు చేశారని, ఆ డబ్బులు ఎక్కడికి వెళ్తున్నాయని నిలదీశారు. వైఎస్ జగన్ హయాంలో అయినా సంక్షేమ పథకాలు వచ్చేవని, కానీ నేడు అప్పులు చేస్తున్నా పథకాలు అందించడం లేదని తెలిపారు. నిరుద్యోగులు, విద్యార్థులు, యువత సమస్యలపై నిరసన తెలిపితే కేసులు పెడతామని బెదిరిస్తే ఎవరూ భయపడేవాళ్లు లేరని స్పష్టం చేశారు. దగ్గుపాటి ఉడత ఊపులకు వైఎస్ఆర్‌సీపీ నాయకులు భయపడరన్నారు. 2025--డీఎస్సీ నియమకాల్లో భాగంగా స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు జరిగాయని స్పష్టం చేశారు. డీఎస్సీపైనే కాకుండా రెండేళ్ల పాలన, దగ్గుపాటి అవినీతి, అరాచకాలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. అది మీడియా సమక్షంలో అయినా..టవర్ క్లాక్ వద్ద ప్రజల సమక్షంలో అయినా రెడీ అని తెలిపారు. యువత, విద్యార్థి సమస్యలపై త్వరలో ఎమ్మెల్యేల ఇళ్ల వద్ద నిరసనలు తెలియజేయనున్నట్లు సాకే చంద్రశేఖర్ తెలిపారు. సమావేశంలో వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దిరెడ్డి నరేంద్ర, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మణి రాయల్, నగర ఉపాధ్యక్షుడు వినీత్, నగర ప్రధాన కార్యదర్శి మైను తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా ఎదగాలి,భవిష్యత్తులో కుటుంబాలకు మీరే ఆధారం కావాలి: ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం,జూలై29. అక్షరటైమ్స్:- పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత విద్యావంతులుగా ఎదిగి, భవిష్యత్తులో తమ కుటుంబాలకు అండగా నిలవాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆకాంక్షించారు. రాయదుర్గం 16వ వార్డ్ పరిధిలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్రంక్ బాక్సులు, బూట్లు, నైట్ డ్రెస్‌లు, బెడ్‌షీట్లు, స్వెటర్లు తదితర వస్తువులను బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో వసతి పొందుతున్న విద్యార్థులకు నాణ్యమైన వస్తువులను అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. సాధారణంగా ప్రభుత్వాలు అందించే వస్తువుల్లో నాణ్యతా ప్రమాణాలు తక్కువగా ఉంటాయనే అభిప్రాయం ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతి అంశంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన వస్తువులను అందిస్తోందని చెప్పారు. విజ్ఞానవంతమైన, విద్యావంతమైన సమాజాన్ని నిర్మించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు చదువుకోవడానికి అవసరమైన వసతులు కల్పిస్తే, వారు పట్టుదలతో చదివి అనుకున్న స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులందరూ చదువుపై ప్రత్యేక దృష్టిసారించి ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని కాలవ ఆకాంక్షించారు. విద్యార్థుల చదువుల కోసం వారి తల్లిదండ్రులు ఎంతో కష్టపడుతూ, తమ సంపాదనలో కొంత భాగాన్ని దాచుకుని ఖర్చు చేస్తున్నారని గుర్తు చేశారు. తల్లిదండ్రులకు భారం కాకుండా, వారి కుటుంబాలకు భవిష్యత్తులో మీరే కొత్త వెలుగుగా మారాలని సూచించారు. జీవితంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని ధైర్యంగా ఎదుర్కొని నిలబడే ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని సూచించారు. కష్టాలను అధిగమించి ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే కుటుంబంతో పాటు సమాజానికి కూడా మంచి చేయగలరన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని తమ జీవితాల్లో మంచి మార్పు తీసుకురావడంతో పాటు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ ప్రజలందరిలో మంచి పేరు సంపాదించాలని ఎమ్మెల్యే కాలవ వారికి శుభాకాంక్షలు, ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వసుంధర దేవి, పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, సంపత్ కుమారి, అగ్రహారం కిరణ్, పరిశీలకులు గురప్ప, కరెన్న,పోరాళ్ల పురుషోత్తం, టశీకశాల హనుమంతు, పూజరి శివ, ఎల్లప్ప,ఇనాయత్, కొండాపురం శ్రీనివాసులు, కొండాపురం శ్రీరాములు, దబ్బిడి శివ,తదితరులు పాల్గొన్నారు.

ఉట్ల రథోత్సవంలో పాల్గొన్న యువనేత గుమ్మనూరు ఈశ్వర్

గుంతకల్, జూలై 29. అక్షరటైమ్స్:-(ప్రతినిధి గుమ్మనూరుహరి) : పామిడి పట్టణ నందు గల రంగరాజు సోదరుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఉట్ల రథోత్సవం సందర్భంగా గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత గుమ్మనూరు ఈశ్వర్ పామిడి పట్టణం నందు గల ఉట్ల రథోత్సవంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ముందుగా యువనేత గుమ్మనూరు ఈశ్వర్ కు ఆలయ కమిటీ సభ్యులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు అనంతరం విఠోబా శ్రీ పాండురంగ స్వామి వారిని గుమ్మనూరు ఈశ్వర్ దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పామిడి పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు మరియు రంగరాజు సోదరుల మధ్యన గుమ్మనూరు ఈశ్వర్ ఉట్ల రథాన్ని లాగి లక్షణంగా రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పామిడి పట్టణ మరియు మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైసీపీ ప్రచార కమిటీ కన్వీనర్ వెల్డింగ్ అబ్దుల్ ను పరామర్శించిన జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నేరుతి రెడ్డి

గుంతకల్,జూలై29. అక్షరటైమ్స్:-(ప్రతినిధి గుమ్మనూరు హరి) : వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి ఈరోజు గత నాలుగు రోజులు బాధపడుతున్న గుత్తి వైసిపి ప్రచార కమిటీ గతా నాలుగు రోజులు నుండి కాళ్లకు సెల్యులైటీస్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న ఆయనకు ట్రీట్మెంట్ తీసుకున్నారని తెలుసుకొని ఆయనను జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి ఆయనను పరామర్శించి ఆయన తొందరగా కోలుకోవాలని చెప్పారు అలాగే దగ్గరుండి ఆయనకు ధైర్యం చెప్పి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో. వైసిపి నాయకులు కార్యకర్తలు గుంతకల్ పట్టణ కన్వీనర్ ఖలీల్, గుంతకల్ నియోజకవర్గ యూత్ కన్వీనర్ అబ్దుల్ బాసిత్, వాలంటరీ వింగ్ కన్వీనర్ పవన్ కుమార్ నాయకులు పాల్గొన్నారు.

ఆమడగూరు మండలం గురు పౌర్ణమి పూజలు

ఆమడగూరు,జులై 29. అక్షరటైమ్స్:- ఆమడగూరు మండల మండల కేంద్రంలో శ్రీ షిరిడి సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఊరేగింపు లో భజనలు కోలాటలు గురు పౌర్ణమి వేడుకలు. నిర్వహించారు మరియు జే కే పల్లి లో గ్రామంలో శిరిడి సాయిబాబా దేవాలయం పెద్దల ఆధ్వర్యంలో భక్తాదుల ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకులకు వివిధ గ్రామాల నుండి వేలాది మంది బాబా భక్తులు తరలి వచ్చారు మందిరములో ప్రతి సంవత్సరము లాగే అనంతపురము నివాసి యల్ యస్ ఫుడ్ కేటరింగ్ యజమాని శ్రీ కాలువపల్లి శ్రీనివాసులు నాయుడు గారు భోజనాలతో పాటు డెకొరేషన్ సాంస్కృతిక కార్యక్రమాలకు ఆర్థిక సహకారాన్ని అందించారు అదే విధంగా మసాక వంకపల్లి చెక్కల భజన కార్యక్రమము కోలాట బృందము చే కోలాట అదే విధంగా మీసాలవారి పల్లి బృందము చే కోలాట కార్యక్రమము అధ్యాంతాము ఎంతో కొలహాలంగా జరిగినవి భక్తులు తమకు తోచిన విధంగా విరాళాలు సమర్పించుకొన్నారు అదేవిధంగా కమడగూర్ చౌడేశ్వరి దేవాలయం మహమ్మదాబాద్ పూలుకుంటపల్లి తుమ్మల చినగానపల్లి సముద్రం గుండువారిపల్లి మిగతా గ్రామాల్లో కూడా గురు పౌర్ణమి భక్తాదులో దేవాలయం లో పూజలు నిర్వహించారు

రెండేళ్ల దిగ్విజయ కూటమి సుపరిపాలన సంక్షేమానికి పెద్దపీట

గడపగడపకు టిడిపి నాయకుల ప్రచారం

యాడికి,జులై 29. అక్షరటైమ్స్: ప్రజల ఆశీస్సులతో కూటమి ప్రభుత్వ పాలన సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మండల టిడిపి నాయకులు అన్నారు. తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికిలోని సంత మార్కెట్ వీధిలో తెలుగుదేశం పార్టీ నాయకులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విచారించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కోటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. ప్రతి కుటుంబానికి ఉచితంగా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయడం, మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచితం బస్సు ప్రయాణం వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని పార్టీ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్తి .రుద్రమ నాయుడు గారు, రూపునేని రాజశేఖర్ నాయుడు, దామినేని నరసింహ చౌదరి, సిద్ధవటం దివాకర్ రెడ్డి, నంద్యాల రంగస్వామి, చింత శివ శంకర్, దత్తు బ్రదర్స్, పత్తికొండ బాలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం : ఎమ్మెల్యే కాలవ భరోసా

రాయదుర్గం,జూలై29.అక్షరటైమ్స్:– రాయదుర్గం పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు భరోసానిచ్చారు. ఎల్ నినో ప్రభావం వల్ల తాగునీటి అవసరాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణానికి తాగునీటిని సరఫరా చేస్తున్న కనేకల్లు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి నిల్వలు, ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్తులో తాగునీటి సరఫరాకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఎల్ నినో ప్రభావం వల్ల తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ముఖ్యంగా జిల్లాకు సాగు, తాగునీటికి ప్రధాన ఆధారమైన తుంగభద్ర ప్రాజెక్టు పరివాహక ప్రాంతాల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో ప్రాజెక్టుకు చేరాల్సిన నీటి ప్రవాహం తగ్గిందన్నారు. అందువల్లే ప్రస్తుత ఏడాది ఆయకట్టుకు సాగునీరు ఇవ్వడంలేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులో సుమారు 36 టీఎంసీల నీటి నిల్వ ఉన్నందున, అత్యంత జాగ్రత్తగా తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రస్తుతం రాయదుర్గం పట్టణ అవసరాలకు సుమారు 35 రోజులకు సరిపడా నీరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో అందుబాటులో ఉందన్నారు. ఈలోగా తుంగభద్ర డ్యామ్‌లో నిల్వ ఉన్న నీటిని ఆగస్టు 1వ తేదీ నుంచి విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. తుంగభద్ర డ్యామ్ నుంచి ముందుగానే నీటిని విడుదల చేయాలని ప్రతిపాదించినప్పటికీ, కర్ణాటక పరిధిలో నీటిని తీసుకునే విషయంలో అక్కడి అధికారులు సుముఖంగా లేకపోవడంతో ఆగస్టు 1వ తేదీ నుంచి నీటిని విడుదల చేసుకునేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. తద్వారా నీటి సరఫరాలో వృథాను తగ్గించడంతో పాటు, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. తుంగభద్ర డ్యామ్ నుంచి నీటిని విడుదల చేసిన తర్వాత ఐదారు రోజుల్లో బొమ్మనహాల్ సరిహద్దుకు నీరు చేరే అవకాశం ఉందన్నారు. అక్కడి నుంచి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు నీటిని పంపింగ్ చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ప్రస్తుతం రాయదుర్గం పట్టణానికి సరిపడా నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఈలోగా హెచ్ఎల్‌సీ నుంచి కూడా నీటిని తీసుకురావడానికి అవకాశం లభిస్తుందని ఆయన వివరించారు. అన్ని ప్రత్యామ్నాయ మార్గాలను సమన్వయం చేసుకుంటూ పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ తాగునీటి విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి కోసం పొదుపుగా వినియోగించుకోవాలని ప్రజలకు ఎమ్మెల్యే కాలవ సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి,మాజీ కౌన్సిలర్ టశీకశాల హనుమంతు, సెంట్రల్ స్టోర్ అధ్యక్షుడు పూజరి శివ, కిరణ్, వేణు, ఆటో వెంకటేశులు, ఎల్లప్ప, నాయకులు తిప్పేస్వామి, అన్నే బసవరాజు, వీరేశ్, బేకరీ తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలో ఘనంగా ప్రారంభమైన సంత్ గురు రవిదాస్ సంకల్ప్ అభియాన్

- ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఘనంగా బీజేపీ అసెంబ్లీ సంస్థాగత సమావేశం
- ప్రతి కార్యకర్త ప్రజల్లో ఉండాలి ప్రతి బూత్ బీజేపీకి విజయ ద్వారం కావాలి
- కార్యకర్తలే బీజేపీ బలం.. బూత్ స్థాయి నుంచే విజయానికి పునాది వేయాలి
- జాతీయ నాయకత్వ అనుభవాన్ని ధర్మవరం అభివృద్ధికి వినియోగిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్
- మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో అభివృద్ధి..
- కార్యకర్తల కృషితో బీజేపీ మరింత బలోపేతం : బీజేపీ నాయకులు

ధర్మవరం,జూలై29.అక్షరటైమ్స్:– ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో బుధవారం ముందుగా "సంత్ గురు రవిదాస్ సంకల్ప్ అభియాన్" ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ సంస్థాగత సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాలకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జెల్లి మధుసూదన్, బీజేపీ శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ కునిగిరి నీలకంఠ ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ నాయకులు, బూత్ అధ్యక్షులు, బీఎల్ఏలు, శక్తికేంద్రాల ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ముందుగా నిర్వహించిన సంత్ గురు రవిదాస్ సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, సామాజిక సమానత్వానికి, మానవత్వానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడు సంత్ గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి సందర్భంగా భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జూలై 29 గురుపౌర్ణమి నుంచి ఫిబ్రవరి 10, 2027 వరకు "సంత్ రవిదాస్ సంకల్ప్ అభియాన్" నిర్వహించబడుతుందని తెలిపారు. సంత్ గురు రవిదాస్ ఒక సాధారణ కుటుంబంలో జన్మించి, తన భక్తి, ఆధ్యాత్మికత, సంస్కరణల ద్వారా సమాజంలో నెలకొన్న కుల వివక్ష, అంటరానితనం, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని కొనియాడారు. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా ప్రతి మనిషి సమానుడేననే సందేశాన్ని ప్రపంచానికి అందించిన మహోన్నత వ్యక్తిగా ఆయనను అభివర్ణించారు. ప్రేమ, భక్తి, జ్ఞానం, సేవాభావం ద్వారానే సమాజంలో శాశ్వత మార్పు సాధ్యమని ఆయన బోధించారని పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సైతం సంత్ గురు రవిదాస్ బోధనల నుంచి ప్రేరణ పొందినట్లు పేర్కొన్న విషయాన్ని గుర్తుచేస్తూ, ఆయన చూపిన సామాజిక న్యాయం, సమానత్వం, సోదరభావం ప్రతి భారతీయుడికి ఆదర్శమని అన్నారు. ఈ సంకల్ప్ అభియాన్‌లో భాగంగా గ్రామాలు, దళితవాడలు, విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు, సదస్సులు, చర్చాగోష్ఠులు, భజనలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆయన సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమరస సమాజ నిర్మాణమే ఈ అభియాన్ ప్రధాన లక్ష్యమని వివరించారు. అనంతరం జరిగిన ధర్మవరం అసెంబ్లీ బీజేపీ సంస్థాగత సమావేశంలో వారు మాట్లాడుతూ..భారతీయ జనతా పార్టీ దేశంలో అత్యంత క్రమశిక్షణ కలిగిన సంస్థాగత పార్టీ అని, పార్టీ బలోపేతానికి కార్యకర్తలే ప్రధాన బలం అని అన్నారు. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎస్ఐఆర్ (ూజూవషఱుశ్రీ ×త్వఅంఅజవ =వజఅంఅశీఅ), బీఎల్ఏ--2 కార్యక్రమాలపై వారు విస్తృతంగా వివరణ ఇచ్చారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ అత్యంత కీలకమని, బీజేపీ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా చూడాలని, కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయించేందుకు ప్రత్యేకంగా కృషి చేయాలని తెలిపారు. అలాగే మరణించిన వారి పేర్లు, డూప్లికేట్ పేర్లు, తప్పులు ఉన్న నమోదులను గుర్తించి చట్టబద్ధంగా సవరించేలా ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని వివరించారు. కొత్త ఓటరు జాబితా విడుదలైన అనంతరం ప్రతి బూత్ స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, పార్టీకి అనుకూలమైన ప్రతి ఓటరుతో ప్రత్యక్ష సంబంధాలు ఏర్పరచుకోవాలని సూచించారు. ప్రతి బూత్‌ను బీజేపీకి బలమైన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు బూత్ కమిటీలను మరింత చురుకుగా పనిచేయించాలని, ప్రతి గ్రామంలో పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి ఎంతో కీలకమని, ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతమే విజయానికి పునాది అవుతుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించుకోవాలని అన్నారు. గ్రామస్థాయిలో కొత్త నాయకత్వాన్ని తయారు చేయడం, యువత, మహిళలు, రైతులు, వివిధ వర్గాలను పార్టీతో అనుసంధానం చేయడం ద్వారా బీజేపీని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని వివరించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. సత్యకుమార్ యాదవ్ కేవలం ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మాత్రమే కాదని, భారతీయ జనతా పార్టీలో జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వహించి పార్టీ కోసం ఎంతోకాలం సేవలందించిన నాయకుడని కొనియాడారు. అలాంటి అనుభవజ్ఞుడైన నాయకుడు ధర్మవరం నుంచి పోటీ చేసి ప్రజల ఆశీర్వాదంతో ఘనవిజయం సాధించి, రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టడం ధర్మవరం ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని వారు తెలిపారు. ఆరోగ్యం, విద్య, మౌలిక వసతులు, సంక్షేమం, రహదారులు, తాగునీరు, ప్రభుత్వ సేవల మెరుగుదల వంటి అనేక రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను వెంటనే పరిష్కరించే ప్రజానాయకుడిగా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రతి బీజేపీ కార్యకర్త మంత్రి సత్యకుమార్ యాదవ్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మరియు రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజల విశ్వాసమే పార్టీ విజయానికి బలమని, క్రమశిక్షణ, సేవాభావం, సమన్వయంతో పనిచేస్తే ధర్మవరం నియోజకవర్గంలో బీజేపీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్, బిజెపి జిల్లా ఇన్చార్జ్ కునిగిరి నీలకంఠ, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేషు, బిఎల్ఏ1 ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ యాదవ్, పట్టణ మండలాల అధ్యక్షులు జింక చంద్రశేఖర్, దేవర రామ్మోహన్, అంజన్ రెడ్డి, ఆకులేటి భాస్కర్, బూత్ అధ్యక్షులు, బీఎల్ఏలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పంటల బీమా నమోదు కు మరో నెల గడువు పెంచాలి



రాయదుర్గం,జూలై29.అక్షరటైమ్స్:– కళ్యాణదుర్గం రైతులు పంట నమోదుకు రాయదుర్గం సిఎస్సి సెంటర్లలో పంటల బీమా, రైతు బీమా నమోదు సమస్యలపై రాయదుర్గం ఏడి కి బొమ్మనహాల్ మండలాల్లో ఏవోలకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంనాయకుల వినతిరాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు పంటల బీమా, రైతు బీమా నమోదులో తీవ్ర ఇబ్బందులు సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, అఖిల భారత యువజన సమాఖ్య నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యల పరిష్కారం కోరుతూ రాయదుర్గం మండల వ్యవసాయ అధికారి కి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, నాయకులు వినతి పత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి తిప్పేస్వామి, ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కావలి కోట్రేష్ మాట్లాడుతూకళ్యాణదుర్గం నియోజకవర్గంలోని సిఎస్సి సెంటర్ల వద్ద రైతుల సమస్యలను చూసి రాయదుర్గం ప్రాంతానికి వస్తున్న కళ్యాణదుర్గం రైతులు, ఇక్కడ కూడా అదే పరిస్థితి ఉందంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిఎస్సి సెంటర్ల ముందు బారులు తీరుతున్న రైతులు, మూడు, నాలుగు రోజులు తిరిగినా పంట బీమా నమోదు కాని పరిస్థితి ఉందని తెలిపారు. సెంటర్లలో సర్వర్ సమస్యలు కొనసాగుతున్నాయి. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే, తక్షణమే పంటల బీమా నమోదుకు మరో నెల సమయం పెంచాలని డిమాండ్ చేశారు.

రైతుల ప్రధాన డిమాండ్లు:

1. పంటల బీమా ప్రీమియం నమోదుకు గ్రామ ఆర్ బి కే , సచివాలయాలకు అనుమతులు ఇవ్వాలి.
2. కేంద్రాలలో సర్వర్ సమస్యలు, 1- బి సమస్యలను వెంటనే పరిష్కరించాలి. 3. ప్రీమియం మొత్తాన్ని తగ్గించి, ఎకరాకు బదులు హెక్టార్ ప్రాతిపదికన నిర్ణయించాలి.
4. గ్రామాలలో 10-15 మంది స్టాఫ్ తో నడుస్తున్న , సచివాలయాలలో పంటల బీమా సేవలు ఎందుకు అందుబాటులోకి తేవడం లేదని ప్రశ్నించారు.ఇప్పటికే ఎరువుల ధరలు పెరిగి, ఎల్-నినో ప్రభావంతో వర్షాలులేక రైతులు అప్పుల్లో ఉన్నారు. ఇటువంటి పరిస్థితిలో ప్రభుత్వమే ప్రీమియం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే,ఆగస్టు 17న జరిగే కలెక్టరేట్ ముట్టడిలో నియోజకవర్గ వ్యాప్తంగా రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఏఐవైఎఫ్ నాయకులు కుమార్, గోపీనాథ్, రమేష్, మారయ్య, నాగన్న, పాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం డీఎస్పీగా చంద్రశేఖర్ బాధ్యతల స్వీకరణ

అనంతపురం,జూలై29.అక్షరటైమ్స్:– అనంతపురం నూతన డీఎస్పీగా ఎం.చంద్రశేఖర్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడతామని పేర్కొన్నారు బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని, ప్రజలకు పోలీసు వ్యవస్థ పట్ల మరింత నమ్మకం కలిగిస్తామని స్పష్టం చేశారు.

యాడికిలో ఘనంగా గురుపౌర్ణమి మహోత్సవ వేడుకలు

యాడికి,జులై29.అక్షరటైమ్స్:– మండలంలోని యాడికి , రాయల చెరువు ,నగరూరు గ్రామాల్లోని షిరిడి సాయిబాబా ఆలయాల్లో బుదవారం గురు పౌర్ణమి మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .మండల కేంద్రం బుగ్గ రోడ్డు లో ఉన్న షిరిడి సాయిబాబా ఆలయంలో ముందుగా సాయిబాబా విగ్రహానికి అభిషేకం చేసి పూలమాలలతో అలంకరించి ప్రత్యేక అర్చనలు హారతులు ఇచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సచ్చిదానంద సద్గురు శ్రీ షిరిడి సాయినాథ మహారాజు కి జై అనే నామస్మరణతో ఆలయం మారుమోగింది .అనంతరం భక్తులు స్వామివారి కి టెంకాయలు , కానుకలు సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు . ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు .

ఘనంగా జరిగిన గురు పూర్ణిమ మహోత్సవ వేడుకలు. శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి కమిటీ అధ్యక్షులు సూర్య ప్రకాష్

ధర్మవరం,జులై29.అక్షర టైమ్స్:– పట్టణంలోని పుట్టపర్తి రోడ్డు, సాయి నగర్ లో గల సాయిబాబా ఆలయంలో గురు పూర్ణిమ మహోత్సవ వేడుకలు శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాబా విగ్రహానికి అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించిన అనంతరం వివిధ పూలమాలలతో అలంకరించిన వైనం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం ఆనవాయితీగా వస్తున్న పాద దర్శనముకు కూడా కమిటీ సభ్యులు అవకాశం కల్పించడంతో భక్తాదులు బారులు తీరారు. ఉదయం ఏడు గంటల నుండి రాత్రి వరకు భక్తుల సందడి నెలకొంది. తదుపరి డిఎస్పి, సిఐలు స్వామివారిని దర్శించుకున్నారు. అన్నదానమునకు దాదాపు 15,000 మందికి దాక భక్తాదులు పాల్గొన్నారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డి.ఎస్.పి ఆధ్వర్యంలో ఆలయముకు పోలీస్ భద్రత కూడా కల్పించడం జరిగింది. జులై 30వ తేదీన గ్రామోత్సవం కార్యక్రమం కూడా ఉంటుందని కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ఉపాధ్యక్షులు రాంప్రసాద్, కార్యదర్శి కృష్ణమూర్తి, ఉప కార్యదర్శి రామాంజనేయులు, కోశాధికారి శ్రీనివాసరావు తో పాటు పాత కమిటీ వారు, సేవాకర్తలు, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గురు పౌర్ణమి వేళ సాయిబాబా ఆలయంలో నిసార్ యాసిన్ సేవ

కదిరి,జూలై29.అక్షరటైమ్స్:– గురు పౌర్ణమి సందర్భంగా నల్లచెరువులోని షిరిడి సాయిబాబా ఆలయాన్ని సిమ్స్ హాస్పిటల్ ఎండీ, ఎన్‌వైపీఎస్ఎన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నిసార్ యాసిన్ ఖాన్ సందర్శించారు. ఆలయ నిర్వాహకులకు,ప్రజలుకు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, ఆలయంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి 30 బియ్యం బస్తాలను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా నిసార్ యాసిన్ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని, సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో మానవతా విలువలు మరింత పెంపొందాలని ఆకాంక్షించారు. ఆలయ సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు నిసార్ యాసిన్‌ను ఘనంగా సన్మానించారు.

ప్రజాసేవకు అంకితమైన కుటుంబానికి అండగా మానవత్వాన్ని చాటిన నాయకత్వం: మంత్రి పిఏ హరీష్ బాబు

ధర్మవరం,జులై 29.అక్షరటైమ్స్:– పట్టణానికి చెందిన సాకే చెన్నమ్మ ,ప్రభుత్వ ఆసుపత్రిలో గత 20 సంవత్సరాలుగా పరిశుద్ధ కార్మికురాలిగా సేవలందిస్తూ ప్రజల ఆరోగ్య రక్షణలో తన వంతు బాధ్యతను ఎంతో నిబద్ధతతో నిర్వర్తించారు. దురదృష్టవశాత్తు ఈ నెల 26వ తేదీన అనారోగ్యంతో ఆమె మృతి చెందింది.ఈ విషాద వార్త తెలుసుకున్న వెంటనే రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని, తక్షణ ఆర్థిక సహాయం అందించాలని తన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ఆదేశాలు జారీ చేశారు.మంత్రి ఆదేశాల మేరకు హరీష్ బాబు అన్న గారు వెంటనే మృతురాలు సాకే చెన్నమ్మ నివాసానికి చేరుకుని, వారి కుమారుడు , కోడలిని పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం మంత్రి తరఫున ఆర్థిక సహాయం అందజేసి, ఆ కుటుంబానికి అండగా నిలిచారు.కుటుంబ సభ్యులు మంత్రికి, మంత్రి పిఏ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

యాడికి,జులై 29అక్షరటైమ్స్:– మండల కేంద్రంలోని మెయిన్ బజార్లో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మతల్లికి బుధవారం ఆషాడ మాసం గురు పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ గంగపూజ పంచామృతాభిషేకం నూతన పట్టు వస్త్రాల సమర్పణ కుంకుమార్చన మహా మంగళహారతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్దమ్మతల్లిని దర్శించి టెంకాయలు, కానుకలు సమర్పించారు, అనంతరం పెద్దమ్మతల్లిని దర్శించిన భక్తాదులకు ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గురువు పక్కిరప్ప సమాధిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం,జూలై29.అక్షరటైమ్స్:- రాయదుర్గం నియోజకవర్గం, రాయదుర్గం పట్టణంలోని రుద్రభూమి నందు గురుపౌర్ణమి సందర్భంగా రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్య డు, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఇన్‌చార్జ్ కాపు రామచంద్రారెడ్డి తన గురువులు, విద్యాదాత పకీరప్ప అయ్యవారు కి మిత్రులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, "గురువు సమాజ నిర్మాణానికి మూలస్తంభం" అని పేర్కొన్నారు. విద్యతో పాటు సంస్కారం, విలువలు, క్రమశిక్షణను అందించి ఎందరో విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన మహనీయులు పకీరప్ప అయ్యవారని కొనియాడారు. వారి సేవలు భావితరాలకు ఆదర్శప్రాయమని, గురువుల పట్ల గౌరవం ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆకాంక్షించారు. గురుపౌర్ణమి సందర్భంగా గురువుల సేవలను స్మరించుకోవడం ప్రతి శిష్యుని బాధ్యత అని అన్నారు.అనంతరం పకీరప్ప అయ్యవారి సమాధి వద్దకు వెళ్లి పూలమాలలు సమర్పించి, పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అయ్యవారి సమాధిని సుందరంగా అలంకరణ చేసిన డిష్ గోవింద్ ,వన్నూరప్ప మరియు వాల్మీకి పవన్ ,దుర్గప్ప మరియు ఈ కార్యక్రమం మాజీ జిల్లా కార్యదర్శి జి.వి. నాయుడు , రాయదుర్గం రూరల్ మండల అధ్యక్షు డు నాగరాజు , బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యు డు శివానంద , డాక్టర్ మల్లికార్జున్ , డాక్టర్ శివ రుద్ర , డాక్టర్ బద్రినాథ్ , జగతి కృష్ణ , కసందుల కుమార్ , వాల్మీకి పవన్ , బిజెపి సీనియర్ కార్యకర్త భాష , బుజ్జి ,బీజేపీ కార్యకర్త సత్యనారాయణ , తదితరులు పాల్గొన్నారు.

పామిడిలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

వేలాదిమంది భక్తులకు అన్నదానం



పామిడి,జూలై29.అక్షరటైమ్స్:- పామిడి పెన్నా నది నడిబొడ్డున వెలసిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో బుధవారం గురుపౌర్ణమి వేడుకలు పీఠాధిపతి సనారి వీరయ్యస్వామి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు, పామిడి--గుత్తి ఇన్‌చార్జి గుమ్మనూరు ఈశ్వర్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే దత్తు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సాయిబాబా వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం సుమారు 2,000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం భక్తులను అలరించేలా కూచిపూడి భరతనాట్య ప్రదర్శన తోపాటు గొప్ప ఉచిత పౌరాణిక ప్రదర్శనలు నిర్వహించారు.

పాలు, పెరుగు, తేనెతో ఈ ఆహారపదార్థాలను కలిపి తిన్నారో అనారోగ్యానికి వెల్కం బోర్డ్ పెట్టేసినట్లే..

మనం ఏది తిన్నా అది మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. చాలా ఆహారాలు ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ.. కొన్ని ఆహారాలు తప్పుగా తీసుకుంటే ప్రయోజనానికి బదులుగా ఆరోగ్యానికి హానికరంగా మారతాయి. ఈ రోజు ఆయుర్వేదం ప్రకారం పొరపాటున కూడా ఏ ఆహారాలను కలిపి తీసుకోకూడదో ఈ రోజు తెలుసుకుందాం.. గత కొంత కాలంగా ఫిట్‌నెస్, ఆరోగ్యం గురించి అవగాహన పెరుగుతోంది. ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారం వైపు మొగ్గు చూపుతున్నారు. ఆహారం, ఆరోగ్యానికి మధ్య దగ్గరి సంబంధం ఉన్నందున ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం వెనుక అవసరాన్ని గుర్తిస్తున్నారు. అయితే తెలిసీ, తెలియక చాలా మంది జంక్ ఫుడ్ తింటున్నారు. దీంతో ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ నేపథ్యంలో యోగా గురువు బాబా రామ్‌దేవ్ ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. అందులో ఆయుర్వేదం విశిష్టతని తెలియజెస్తూ అవగాన కలిగిస్తున్నారు. పతంజలి సహ వ్యవస్థాపకుడు ఆచార్య బాలకృష్ణ ఆయుర్వేదం గురించి అవగాహన కల్పించడానికి అనేక పుస్తకాలు రాశారు. అలాంటి ఒక పుస్తకం "ది సైన్స్ ఆఫ్ ఆయుర్వేదం". ఈ పుస్తకం ఏ ఆహార కలయికలు మీ ఆరోగ్యానికి హానికరం అని వివరిస్తుంది. వీటిని కలిపి తినడం వల్ల జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపడమే కాదు విష పదార్థాలు కూడా పెరుగుతాయి. అందువల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, శరీరాన్ని హాని నుంచి రక్షించుకోవడానికి ఏ ఆహారాలను కలిపి తినకూడదో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఈ చెడు ఆహార కలయికల గురించి ఈ రోజు వివరంగా అన్వేషిద్దాం.

తప్పుడు ఆహార కలయికల వల్ల కలిగే ఆరోగ్య ప్రభావాలు

" ఆయుర్వేద శాస్త్రం " అనే పుస్తకం మనం తినే ఆహారం మన ఆరోగ్యాన్ని ఎలా ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుందో వివరిస్తుంది. కొన్ని ఆహారాలు ప్రయోజనకరం.. అయితే అవి మరికొన్ని ఆహారాలతో కలిస్తే ఆరోగ్యానికి హానికరం కావచ్చు. ఒకదానికొకటి సరిగ్గా సరిపోని ఆహారాలు తినడం వల్ల శరీరంలో విషపూరిత పదార్థాలు పేరుకుపోతాయి. వీటిని వదిలించుకోవడం కష్టమవుతుంది. ఇది జీర్ణక్రియను బలహీనపరుస్తుంది. శరీరంలోని మూలకాలను (లోహాలు) అసమతుల్యత చేస్తుంది. వ్యాధి ప్రమాదాన్ని పెంచుతుంది. తప్పుడు ఆహారం తినడం వల్ల శరీర రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. అలసట, ఒత్తిడి వంటి సమస్యలకు దారితీస్తుంది. అంతే కాదు తప్పుడు సమయంలో, తప్పుడు వాతావరణంలో తప్పుడు ఆహారం తినడం, చాలా చల్లగా లేదా చాలా వేడిగా ఉన్న ఆహారం తినడం కూడా ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది.

ఈ ఆహార కలయికలు ఆరోగ్యానికి మంచిది కాదు.

పాలతో ఈ ఆహారాలను తీసుకోవద్దు: ఎముకలను బలోపేతం చేయడానికి పాలు చాలా ప్రయోజనకరంగా భావిస్తారు. అయితే పాలతో కలిపి తినకూడని కొన్ని ఆహారాలు ఉన్నాయి. ఉదాహరణకు పెరుగును పాలతో కలిపి తినకూడదు. ముల్లంగి, ముల్లంగి ఆకులు, పచ్చి సలాడ్, నగ్గెట్స్, చింతపండు, పుచ్చకాయ, కొబ్బరి, జిలేబీ, నువ్వుల లడ్డు, శనగలు, పప్పులు, సిట్రస్ పండ్ల మొదలైన ఆహారాలను కూడా పాలతో కలిపి తినకూడదు.

పెరుగుతో వీటిని తినవద్దు: పెరుగు చల్లదనాన్ని కలిగిస్తుంది. కనుక పెరుగుతో వేడి ఆహారాన్ని తినకపోవడం మంచిది. జున్ను (పనీర్), కీర దోసకాయలను పెరుగుతో తినకూడదు.

బియ్యంతో వీటిని నివారించండి: ఆయుర్వేదం ప్రకారం బియ్యంతో వెనిగర్ వాడకూడదు. బియ్యం , వెనిగర్ కలయిక జీర్ణ సమతుల్యతను దెబ్బతీస్తుంది. ఇది ఉబ్బరం, గ్యాస్ట్రిటిస్‌కు దారితీస్తుంది.

తేనెతో తినకూడని ఆహారాలు: వేడి నీరు, వేడి పాలు.

ఈ పండ్లు మీకు ఎక్కడ కనిపించినా సరే విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి.. ఎందుకంటే..?

మార్కెట్‌లో మనకు అనేక రకాల పండ్లు లభిస్తుంటాయి. సీజనల్ పండ్లతోపాటు రెగ్యులర్‌గా లభించే పండ్లను చాలా మంది తింటుంటారు. అయితే కొన్ని రకాల పండ్లు చూసేందుకు విచిత్రంగా ఉంటాయి. అలాంటి పండ్లను తినేందుకు చాలా మంది వెనుకడుగు వేస్తుంటారు. కానీ అవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అలాంటి పండ్లు కూడా మనకు చాలానే అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో లసోడా అనే పండ్లు కూడా ఒకటి. వీటినే గుండా, డేలా, ఇండియన్ చెర్రీ అనే పేర్లతో పిలుస్తారు. ఈ పండ్లు మన దేశంలోపాటు ఆసియాలోని పలు ప్రాంతాల్లో పండుతాయి. పలు సంప్రదాయ వైద్య విధానాల్లోనూ ఈ పండును ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. లసోడా పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

జీర్ణ వ్యవస్థకు..

లసోడా పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకం తగ్గేలా చేస్తుంది. అజీర్తి నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. ఈ పండ్లను తింటుంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. విరేచనాలు అయిన వారు ఈ పండ్లను తింటే త్వరగా కోలుకుంటారు. ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ అనే జీర్ణ సమస్య సైతం తగ్గిపోతుంది. లసోడా పండ్లను తింటే దగ్గు, ఆస్తమా, ఇతర శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. దీని వల్ల శ్వాస నాళాలు క్లియర్‌గా మారుతాయి. శ్వాస సరిగ్గా లభిస్తుంది. ఈ పండ్లలో యాంటీ ఇన్ ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఈ పండ్లలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు సైతం ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే శరీరంలో అంతర్గతంగా, బాహ్యంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకోవచ్చు.

రోగ నిరోధక శక్తికి..

లసోడా పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఈ పండ్లలో విటమిన్లు ఎ, సి అధికంగా ఉంటాయి. ఇవి కంటి చూపును మెరుగు పరుస్తాయి. చర్మాన్ని ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. రోగ నిరోధక వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తాయి. ఈ పండ్లను తింటే క్యాల్షియం, ఫాస్ఫరస్, పొటాషియం అధికంగా లభిస్తాయి. ఇవి ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. నాడీ మండల వ్యవస్థ పనితీరును మెరుగు పడేలా చేస్తాయి. శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉండేలా చూస్తాయి. డీహైడ్రేషన్ బారి నుంచి తప్పించుకోవచ్చు. ఈ పండ్లలో ఫ్లేవనాయిడ్స్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లతోపాటు ఫినోలిక్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

షుగర్ ఉన్నవారికి..

డయాబెటిస్ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతగానో మేలు చేస్తాయి. లసోడా వల్ల శరీరంలో షుగర్ లెవల్స్ గణనీయంగా తగ్గుతాయి. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు ఈ పండ్లను రోజూ తింటుంటే మేలు జరుగుతుంది. ఇక ఈ పండ్లు దోరగా గ్రీన్ కలర్‌లో, పండినవి పసుపు, గోధుమ రంగులోనూ దర్శనమిస్తాయి. ఈ పండ్లకు చెందిన తొక్క దళసరిగా ఉంటుంది. పండు రుచి కాస్త పులుపుగా ఉంటుంది. కనుక దీన్ని వంటల్లోనూ ఉపయోగిస్తారు. బాగా పండిన లసోడా పండ్లు తియ్యగా ఉంటాయి. వీటిని చాలా మంది ఇష్టంగా తింటారు. పచ్చి లసోడా కాయలను అయితే కూర చేసుకుని తినవచ్చు. పండ్లను నేరుగా తినవచ్చు. పచ్చి లసోడాలతో కొందరు ఊరగాయలను కూడా పెట్టుకుంటారు. ఈ పండ్లను కొందరు కూరగాయగా కూడా ఉపయోగిస్తారు. ఇలా లసోడా పండ్లను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

నీళ్ల వరద కాదు, కమీషన్ల దురద!

యావత్ ప్రపంచమే మెచ్చిన బృహత్తర కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వింతగా వ్యవహరిస్తున్నారు. పూటకో మాట మాట్లాడుతూ నవ్వుల పాలవుతున్నారు. మొన్నటివరకు అభాంబాలు వేస్తూ, ఆరోపణలు చేసిన కాళేశ్వరం నీళ్లనే వాడుకోవాల్సి రావడంతో ఆయన కొత్త అబద్ధాలకు తెరలేపారు. హైదరాబాద్‌కు గోదావరి జలాల తరలింపులో భాగంగా మల్లన్నసాగర్ ప్రాజెక్టు నుంచి నీళ్లు తెస్తామని చెప్తూనే, ఆ నీళ్లు కాళేశ్వరం జలాలు కావని నాలుక మడతేస్తుండటం హాస్యాస్పదం.

హైదరాబాద్‌కు గోదావరి జలాల తరలింపు ప్రాజెక్టు శంకుస్థాపన సందర్భంగా గండిపేట వద్ద నిర్వహించిన సభలో సీఎం రేవంత్ మరోమారు తన నోటికి అబద్ధాల పనిచెప్పారు. కాళేశ్వరం ఎప్పుడో కూలిపోయిందని, ఎల్లంపల్లి నుంచి గోదావరి నీళ్లను తెస్తున్నామని కొత్త రాగం ఆలపించారు. ఓ వైపు కాళే శ్వరంపై నిందలు వేస్తూనే, మరోవైపు కాళేశ్వరంలో భాగంగా నిర్మించిన మల్లన్నసాగర్‌ను వాడుకోవడం కాంగ్రెస్ సర్కార్ కపటనీతికి నిదర్శనం. ఎల్లంపల్లిని కాంగ్రెస్సే నిర్మించి ఉంటే, తెలంగాణ రాకముందు రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్ జిల్లాలకు అప్పుడే నీళ్లెందుకివ్వలేదు? హైదరాబాద్‌కు గోదావరి జలాలను ఎందుకు తరలించలేదు? తెలంగాణ వచ్చాక ఎల్లంపల్లిపై ప్రత్యేక దృష్టి సారించి పనులు పూర్తిచేసింది కేసీఆర్ ప్రభుత్వం. శంకుస్థాపన జరిగిన 12 ఏండ్లకు, తెలంగాణ వచ్చిన రెండేండ్ల తర్వాత 2016, నవంబర్‌లో అప్పటి ఇరిగేషన్ శాఖ మంత్రి హరీశ్‌రావు వేములవాడ మండలంలోని ఫాజిల్‌నగర్ నుంచి చందుర్తి మండలంలోని నర్సింగాపూర్ మైనర్ ఇరిగేషన్‌కు గోదావరి జలాలను విడుదల చేశారు. ఇక మల్లన్నసాగర్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు శతవిధాలా ప్రయత్నించిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు దాన్ని కూడా కాంగ్రెస్ సర్కారు నిర్మించిందని చెప్పడం వింతల్లో కెల్లా వింత. మల్లన్నసాగర్‌ను నిర్మిస్తే భూకంపాలు వస్తాయని రైతులను భయపెట్టిన చరిత్రను మర్చిపోతే ఎట్లా రేవంత్‌రెడ్డీ? ప్రాణహితలో భాగంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన మల్లన్నసాగర్ కెపాసిటీ 1.15 టీఎంసీలే. కానీ, కేసీఆర్ కట్టిన మల్లన్నసాగర్ కెపాసిటీ 50 టీఎంసీలు. కాంగ్రెస్ నాయకులు మాటిమాటికీ చెప్పే ప్రాణహిత-చేవెళ్ల మొత్తం కెపాసిటీ 16 టీఎంసీలే.ఎల్లంపల్లి నుంచి మల్లన్నసాగర్‌కు నీళ్లను చేరవేసేందుకు పెద్ద తతంగమే నడిచింది. కాళేశ్వరం ప్రాజెక్టు రెండో దశలో భాగంగా ఎల్లంపల్లి నుంచి గోదావరి జలాలను మధ్య మానేరుకు తరలించారు. రెండో దశ లో మొత్తం మూడు ప్యాకేజీలున్నాయి. మొదట ఎల్లంపల్లి నుంచి మేడారం రిజర్వాయర్‌లోకి, అక్కడినుంచి శ్రీరాంసాగర్ వరద కాలువకు, ఆ తర్వాత మధ్యమానేరుకు నీళ్లు చేరుతాయి. మూడో దశలో భాగంగా మధ్యమానేరు నుంచి మల్లన్నసాగర్‌కు నీటిని తరలిస్తారు. మొదట మధ్యమానేరు నుంచి అనంతగిరి రిజర్వాయర్‌కు, అక్కడినుంచి శ్రీరంగనాయకసాగర్‌కు, అక్కడినుంచి మల్లన్నసాగర్‌కు గోదావరి జలాలు వచ్చి పడుతాయి. కేసీఆర్ నిర్మించిన మేడారం, అనంతగిరి, శ్రీరంగనాయకసాగర్, మల్లన్నసాగర్ రిజర్వాయర్లు, అప్రోచ్ కెనాల్స్, టన్నెళ్లు.. లేకుండా ఎల్లంపల్లి నుంచి హైదరాబాద్‌కు గోదావరి జలాలను మళ్లించగలరా?

హైదరాబాద్‌కు గోదావరి జలాల తరలింపును గత బీఆర్ఎస్ ప్రభుత్వమే ప్రతిపాదించింది. అయితే, కొండపోచమ్మసాగర్ నుంచి వెయ్యి కోట్లతో కేసీఆర్ సర్కార్ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దానినే రేవంత్ ప్రభుత్వం మల్లన్నసాగర్‌కు మార్చి, ప్రాజెక్టు వ్యయాన్ని 7,300 కోట్లకు పెంచి, నీళ్లకు బదులు కమీషన్ల వరద పారించాలని చూస్తున్నది. గండిపేట నుంచి మల్లన్నసాగర్ సుమారు 118 కిలోమీటర్ల దూరంలో, సముద్ర మట్టానికి 557 మీటర్ల ఎత్తున ఉంటుంది. అదే కొండపోచమ్మసాగర్ గండిపేటకు 70 కిలోమీటర్ల దూరంలో, 618 మీటర్లపైన ఉంటుంది. 540 మీటర్ల ఎత్తున ఉండే గండిపేటకు 618 మీటర్ల ఎత్తున ఉండే కొండపోచమ్మ సాగర్ నుంచి గ్రావిటీ ద్వారా తక్కువ ఖర్చుతో నీళ్లను తీసుకురావచ్చు. ఎక్కువ నిల్వ సామర్థ్యం ఉన్న మల్లన్నసాగర్ నుంచి కొండపోచమ్మకు కాళేశ్వరంలో భాగంగా నీళ్లు తరలించే మార్గం అందుబాటులో ఉండనే ఉన్నది. కానీ, అలాచేస్తే కమీషన్లు రావు కదా? ఫలాలిచ్చే చెట్టుకే రాళ్ల దెబ్బలు అన్నట్టు.. ఇట్లా కాళేశ్వరం ప్రయోజనాలను వాడుకుంటూ దాని మీదనే నిందలు వేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణ ప్రజలు, మేధావులు, బుద్ధిజీవులు, ముఖ్యంగా అన్నదాతలు ఇకనైనా కాంగ్రెస్ నైజాన్ని గ్రహించాలి. కాళేశ్వరంతో పాటు తెలంగాణను కాపాడుకోవాలి. అప్పుడే తెలంగాణతోపాటు మనమూ మనగలుగుతాం.

వామ్మో.. ఏంట్రా ఇది.. సిగరెట్ల కంటే బీడీ తాగడం ప్రమాదకరమా..? అసలు నిజం ఇదే

పొగాకును అనేక రూపాల్లో వినియోగిస్తారు.. వాటిలో బీడీలు - సిగరెట్లు సర్వసాధారణం. బీడీలు సిగరెట్ల కంటే తక్కువ హానికరం అని చాలా మంది నమ్ముతారు. అయితే, ఈ నమ్మకం చాలా ప్రమాదకరమైనది. రెండూ శరీరానికి హానికరం. క్యాన్సర్, గుండె జబ్బులు, స్ట్రోక్ - ఊపిరితిత్తుల సమస్యలు వంటి వ్యాధులు బీడీలు, సిగరెట్లు రెండింటి వల్ల సంభవిస్తాయి. బీడీలు, సిగరెట్లు రెండూ ఆరోగ్యానికి హానికరం.. కానీ బీడీల కంటే.. సిగరెట్లు తాగడం మంచిది.. సిగరెట్లు కంటే బీడీలు తక్కువ ప్రమాదకరమని.. భావించడం తప్పు.. రెండు హానికరమైనవేనని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే.. బీడీలు తాగడం కొన్నిసార్లు సిగరెట్ల కంటే ఎక్కువ హానికరం అని పరిశోధనలు రుజువు చేస్తున్నాయి. బీడీలు సిగరెట్లకు సురక్షితమైన ప్రత్యామ్నాయం అని మీరు అనుకుంటే.. అది పూర్తి అపోహ మాత్రమే.. పొగాకును అనేక రూపాల్లో వినియోగిస్తారు.. వాటిలో బీడీలు సిగరెట్లు సర్వసాధారణం. బీడీలు సిగరెట్ల కంటే తక్కువ హానికరం అని చాలా మంది నమ్ముతారు. అయితే, ఈ నమ్మకం చాలా ప్రమాదకరమైనది. రెండూ శరీరానికి హానికరం. క్యాన్సర్, గుండె జబ్బులు, స్ట్రోక్ %-% ఊపిరితిత్తుల సమస్యలు వంటి వ్యాధులు బీడీలు, సిగరెట్లు రెండింటి వల్ల సంభవిస్తాయి. ఒకటి క్యాన్సర్‌కు కారణమవుతుందని, మరొకటి కాదని నమ్మకం తప్పు.. ఇలా భావిస్తే అది ముర?త్వమే అవుతుంది.. గ్రామీణ ప్రాంతాలలో, తక్కువ ఆదాయ వర్గాలలో, బీడీలు సిగరెట్ల కంటే తక్కువ హానికరం అని ప్రజలు నమ్ముతారు. ఎందుకంటే వాటిలో పొగాకు, టెండు ఆకులు మాత్రమే ఉంటాయి. అయితే, బీడీలు కూడా అంతే హానికరం మాత్రమే కాదు.. చాలా సందర్భాలలో, అవి సిగరెట్ల కంటే కూడా ప్రమాదకరమైనవి అని పరిశోధనలు చెబుతున్నాయి. బీడీలలో ఫిల్టర్ లేకపోవడం దీనికి ప్రధాన కారణం.. ఇది పొగను ఫిల్టర్ చేయకుండా నిరోధిస్తుంది. ఇంకా, బీడీ పొగ సిగరెట్ల కంటే విషపూరితమైనది. ఎందుకంటే, పొగాకుతో పాటు, బీడీలలో పొగలోకి విడుదలయ్యే అనేక హానికరమైన పదార్థాలు ఉంటాయి. ఈ పొగలో ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్‌కు కారణమయ్యే క్యాన్సర్ కారక పదార్థాలు ఉంటాయి.

బీడీ సిగరెట్ మధ్య తేడా

సిగరెట్లలో పొగాకుతో పాటు వివిధ రసాయనాలు, ఫిల్టర్లు ఉంటాయి, అయితే బీడీలలో టెండు ఆకులలో చుట్టబడిన పొగాకు ఉంటుంది. సిగరెట్లలో ఫిల్టర్లు ఉంటాయి, కానీ బీడీలలో ఉండవు. బీడీలోని టెండు ఆకు కాలినప్పుడు, పొగ మందంగా మారుతుంది. అందుకే ధూమపానం చేసే వ్యక్తి ఎక్కువ పొగను పీల్చుకుంటాడు.. ఇది మరింత ప్రమాదకరం..

పరిశోధన ఏం చెబుతోంది?

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం.. బీడీ తాగేవారికి సిగరెట్ తాగేవారి కంటే ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. బీడీ తాగడం వల్ల దీర్ఘకాలిక బ్రోన్కైటిస్ ఉబ్బసం వంటి వ్యాధులు వస్తాయి. బీడీ తాగడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. బీడీ తాగేవారికి నోరు, గొంతు, ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. బీడీ తాగేవారికి నికోటిన్ టాక్సిన్స్ కూడా ఎక్కువ స్థాయిలో ఉంటాయి.

బీడీలలో సిగరెట్ల కంటే ఎక్కువ నికోటిన్ ఉంటుంది..

మేదాంత హాస్పిటల్‌లోని పల్మనాలజీ విభాగానికి చెందిన డాక్టర్ భగవాన్ మంత్రి మాట్లాడుతూ.. బీడీసిగరెట్.. రెండూ ఆరోగ్యానికి హానికరం అని వివరిస్తున్నారు. కానీ బీడీలు తాగడం వల్ల శరీరంలోకి ఎక్కువ నికోటిన్, మోనాక్సైడ్ విడుదలవుతాయి. ఎందుకంటే బీడీ పొగ మందంగా ఉంటుంది. బీడీలు తాగడానికి కూడా ఎక్కువ శక్తి అవసరం.. ఇది ఊపిరితిత్తులపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది, దీనివల్ల పొగ రక్తప్రవాహంలోకి చేరుతుంది.

సమాజం కుటుంబంపై ప్రభావం

బీడీలు తాగడం వల్ల కలిగే హాని కేవలం ధూమపానం చేసేవారికి మాత్రమే పరిమితం కాదు.. ఆ పొగ దగ్గర్లో ఉన్నవారికి కూడా పాసివ్ స్మోకింగ్ ప్రమాదం కలిగిస్తుంది. ఈ పొగ ముఖ్యంగా పిల్లలు, మహిళలకు ప్రమాదకరం.. ఇంకా ఉబ్బసం, అలెర్జీలు ఊపిరితిత్తుల వ్యాధులకు కారణమవుతుంది. కావున.. ధూమపానానికి దూరంగా ఉండండి.. మీ ప్రాణాలను కాపాడుకోవడంతోపాటు.. ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పడేయకుండా చూడండి..